

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 02, జూన్ 2025 పేజీలు - 8


# వామ్మో...! జూన్

- సామాన్య కుటుంబాల్లో... దడ పుట్టించే నెల
- విద్యాసంస్థలకు కాసులు కురిపించే మాసం
- పాఠ్యపుస్తకాలు, నోట్స్, బ్యాగ్స్, షూ కొనుగోలు
- వేల రూపాయలు ఖర్చు చేయనున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- మూడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చేరిన విద్యార్థిని, విద్యార్థులకు వసతులు కరువు
- పాఠశాలలకు ఆర్థిక మసహాయం చేయని ప్రభుత్వం



*నల్గొండ జిల్లా బ్యూరో*

జూన్ ప్రారంభమైందంటే విద్యార్థుల తల్లిదండ్రులకు వణుకు... ప్రాథమిక పాఠశాలల నుంచి ఇంటర్ డిగ్రీ కళాశాలలకు అకాడమిక్ విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సంగతి తెలిసిందే. పిల్లలకు ఫీజులు, హాస్టల్ ఖర్చులతో పాటు పాఠ్య, నోటి పుస్తకాలు, షూ, బ్యాగులు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఈ ఖర్చులను తలచుకుంటే తల్లిదండ్రులు వామ్మో.... జూన్... అంటూ ఆందోళన పరిపాటయింది. ప్రభుత్వ పాఠశాలలు సక్రమంగా లేక విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల వైపు వెళ్ళవలసి వస్తుంది. ఇదే అదునుగా ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఫీజులు ఇష్టానుసారంగా పెంచి వసూలు చేస్తున్నారు. నల్గొండ జిల్లాలో సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో బెస్ట్ అవలబుల్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలల్లో సుమారు 1500కు పైబడే విద్యార్థిని విద్యార్థులను తీసుకున్నారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వము స్కూల్ ఫీజుతో పాటు, పాఠ్య, నోటు పుస్తకాలు, బ్యాగు, షూస్ ఇవ్వాల్సి ఉంటుంది కానీ నల్గొండ జిల్లాలో గత మూడు సంవత్సరాలుగా ప్రైవేట్ పాఠశాలలకు నిధులు చెల్లించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులే చెల్లించాల్సి వస్తుంది. పేరుకు మాత్రం ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం కింద విద్యార్థిని విద్యార్థినులకు అడ్మిషన్ ఇస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇలాంటి ఆర్థిక సహాయం ఇవ్వకపోవడంతో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుకోలేకపోతున్నారు. ఈ విద్యా సంవత్సరం అయినా పేద విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఫీజులు చెల్లిస్తేనే వారు విద్య కొనసాగే అవకాశం ఉంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల పరిస్థితి కూడా ఉంది. ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ముందుగానే ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ వసూలు చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు వారిష్టానుసారంగా ఫీజులు ప్రభుత్వ నీ అమ్మ నిబంధన లేకుండా వసూలు చేస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు వసూలు చేస్తున్న ఫీజులకు, ఫీజు రియంబర్స్మెంట్‌కు పొంతన లేకుండా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు చదువులను భారంగా భావిస్తున్నారు. జూన్ నెలలో సామాన్య మిగతా 2లో

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : వరుస వేసవి సెలవులు కావడంతో ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆలయంలో స్వామి వారి అభిషేక పూజల్లో, నిత్యకల్యాణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.



### స్వర్ణగిరి శ్రీ స్వామివారికి

# ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంత నామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మిగతా 2లో

# మహిళలు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యం...

### మైనర్లపట్ల వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టం ప్రకారం కేసులు నమోదు...

### వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవు..

### తల్లిదండ్రులు పిల్లల నడవడికను గమనించాలి..

### సోషల్‌మీడియా ప్రభావానికి గురికావొద్దు : జిల్లా ఎస్పీ కె.నరసింహ



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : మహిళలు, బాలికల, విద్యార్థునిల రక్షణకు సూర్యాపేట జిల్లా పోలీసు శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని వీరి రక్షణలో అనుక్షణం పనిచేస్తున్నామని జిల్లా ఎస్పీ నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు. స్మార్ట్‌ఫోన్స్ అందుబాటులో ఉండడం వల్ల సోషల్ మీడియా ప్రభావం యువతపై అధిక ఉన్నది, దీని ద్వారా మంచిని నేర్చుకోవాలి తప్ప చెడు మార్గంలోకి, చెడు ఆలోచనలోకి వెళ్ళవద్దని సూచించారు. 18 సంవత్సరాల లోపు వారిపై వేధింపులకు పాల్పడితే ఫోక్సో చట్టప్రకారం కఠినమైన కేసులు నమోదు చేస్తామని తెలిపారు. మహిళలు, విద్యార్థినిల రక్షణలో పోలీసు శాఖ, షీ టీమ్స్, కళా బృందాలతో విద్యాసంస్థల్లో, కాలనీలలో, రద్దీ ప్రాంతాలలో మహిళల రక్షణలో నూతన చట్టాలు, జైలు శిక్షలు అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. బస్టాండులు, కళాశాలలు, రద్దీ ప్రాంతాలు, షాపింగ్‌మాల్స్, సినిమా థియేటర్స్ మొదలగు ప్రాంతాలలో ఆకతాయిలపై నిఘా ఉంచామని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం మన సాంప్రదాయమని సమాజంలో మహిళల పురోగతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి, మహిళల పట్ల వేధింపులకు పాల్పడితే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఫోక్సో కేసులలో కఠినమైన మిగతా 2లో

# ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలు




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం అవంతిపురం ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాలలో 2025–26 విద్యా సంవత్సరానికి గాను 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, 10వ తరగతి వరకు తెలుగు మీడియంలో బాలబాలికలకు ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ నంద ఒక ప్రకటనలో తెలిపారు. చెవిటి, మూగ, బధిర బాలబాలికలకు ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యునిఫాం, కాస్మొటిక్ చార్జీలు, భోజనం, వసతిసౌకర్యం కల్పించడం జరుగుతుందని, ఆసక్తిగల వారు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజ్ ఫొటోతో స్కూల్లో లేదా 9885842339 నంబర్లో సంప్రదించి దరఖాస్తు ఫారం పొంది పాఠశాలలో సమర్పించాలని సూచించారు.

# రేపాల లింగయ్య పార్థివదేహానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యేలు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రేపాల శ్రీనివాస్ తండ్రి అయిన రేపాల లింగయ్య ఆదివారం ఉదయాన్నే స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, మరో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి సీతారాంపురంకి చేరుకొని రేపాల లింగయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట చింత రెడ్డి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, అన్నభీమోజు నాగార్జున చారి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎండి.మగ్దూం భాష, షోయబ్, యర్రమల్ల దినేష్, చిట్టుపల్లి వెంకటేశ్వర్లు, తీరంశెట్టి కోటేశ్వర రావు, రవీంద్ర నాయక్, సైదా చారి, పెద్ది శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# వామ్మో...! జూన్

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు దడ పుట్టిస్తుంది. స్కూల్లో ప్రారంభ నేపథ్యంలో ఫీజులు, పుస్తకాలు, యూని ఫామ్, బ్యాగులు తదితర సామాగ్రి కొనుగోళ్లతో విద్యార్థుల తల్లిదండ్రులకు చుక్కలు కనబడతాయి. అయితే ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఈ విద్యా సంవత్సరం ఫీజులు రెట్టింపైనట్లు విద్యాసంస్థలు ముందుగానే పేర్కొంటున్నారు. ఇటు ఇంటి అద్దెలు పెరిగాయి, ఆపై నిత్యవసరల ధరలు, కూరగాయల ధరల పెరుగుదల ఆకాశాలంటుతున్నాయి. ఒక్కో కుటుంబానికి నెలకు సుమారు లక్షకు పైనే ఖర్చు వచ్చి పడటంతో చాలీచాలని వేతనాలతో పైసా పైసా కూడబెట్టి నా సామాన్యులు ఈ జూన్ మాసం గడిచేదలా అని ఆందోళన చెందుతున్నారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లలో విద్య పూర్తిగా వ్యాపారంగా మారింది. ఫలితంగా లక్షలాది మంది విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షలాది రూపాయలు ఫీజులు వసూలు చేయడం ఆందోళన కలిగిస్తుంది. ఎల్కేజీ కి 20వేలకు పైగానే చెల్లించాల్సిన పరిస్థితి ఇక పదవ తరగతి అయితే లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వము ఇప్పటికైనా విద్యాసంస్థల మీద చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేసే విధంగా ప్రతి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# 100రోజుల యాక్షన్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం

**- కమిషనర్ జి.రామలింగం**



భువనగిరి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం యందు అధికారులు, సిబ్బందితో శ్రీయుత కమీషనర్ జి.రామలింగం సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇట్టి 100 రోజుల ప్రణాళికలో భాగంగా మొత్తం 51 యాక్టివిటీస్ కలవని తేది.02.06.2025 నుండి తేది10.09.2025 వరకు సదరు ఆక్టివిటీస్ నిర్వహించబడతాయని అందులో భాగంగా ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ పరణమైన పనులు, పెద్ద మురికి కాలువలు, నాళాలు, సోషల్ మీడియా క్యాంపెయిన్, పడి పడి చెత్తలపై ఇంటింటికి అవగాహన సమావేశాల, వాల్ పెయింటింగ్స్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ, దోమల నివారణ, పరిశుద్ధ కార్మికులకు హెల్త్ క్యాంప్స్, ర్యాలీలు నిర్వహించడం, స్వచ్ఛత కాంపిటీషన్స్, అవార్డులు, క్విజ్ కాంపిటీషన్స్, పెయింటింగ్స్, రంగోలి కాంపిటీషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్స్, భువన్ సర్వే, ట్రేడ్ లైసెన్స్ గుర్తించుట, ఇంటి నల్ల కనెక్షన్లను ఆన్లైన్ చేయుట, మహిళా సంఘాల ప్రోడక్ట్ మేలా, స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్, వీధివిక్రయదారుల సంఘాలు ఏర్పాటు చేయుట, మహిళా సంఘాల వారికి బ్యాంకు లింకేజీ ఇచ్చుట, స్ట్రీట్ వెండింగ్ జోన్లను సమీక్షించుట, కొత్త మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట, ఓవర్ హెడ్ టాంక్స్ శుభ్రం చేయుట, లోతట్టు ప్రాంతాలు పూడ్చుట, ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించడం, శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించడం, మురికి కాలువ మరియు నాళాలపై మెష్ ఏర్పాటు చేయుట, జంక్షన్స్ అభివృద్ధి చేయుట, అనిమల్ బర్త్ కంట్రోల్ బర్త్ పై క్యాంపెయిన్ నిర్వహించటం, ఇంకుడు గుంతల నిర్మాణం చేయుట, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి చేయుట, వన మహోత్సవం నిర్వహించుట, ప్రొఫైలింగ్ ఆఫ్ వేస్ట్ పిక్కర్స్, క్లోరినేషన్ టెస్టు నిర్వహించడం మొదలగు పనులను పట్టణంలో అమలు చేయుటకు గాను వాటి అధికారులకు మరియు రిసోర్స్ పర్సన్లకు కమిషనర్ దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి వంద రోజులు ప్రణాళికలలో అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రజా ప్రతినిధులు, పట్టణ ప్రజలు ప్రజలందరూ కూడా ఇందుకు సహకరించాలని పిలుపునివ్వడం జరిగింది.

# కాపుగల్లులో వైద్య శిబిరానికి భారీ స్పందన

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కోదాడ ప్రముఖ వైదులు జాస్తి సుబ్బారావు ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు వైద్య శిబిరాలను చేసుకోవాలని, గ్రామ ప్రజల కోసం ఉత్తర పాండురంగారావు ఆధ్వర్యంలో గతంలోనూ ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించారని అభినందించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీగా తరలివచ్చి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇచ్చి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ తరపున డాక్టర్ స్వాతి, డాక్టర్ బిష్మప్రియ, ఆర్గనైజర్ బి.వీరేంద్రాచరీ, ముఖ్య అతిదులు విశ్రాంత ఉపాధ్యాయులు రావేళ్ళ సీతారామయ్య, పెదనాటి వెంకటేశ్వరరావు, మారుతీ మాధవరావు, నంబూరి లక్ష్మయ్య, పంగులూరి రమేష్, నల్లూరి రవి, చిట్టీ బాబు, ముత్తవరపు నాగేశ్వరావు, కొండా సైదులు బాలేబోయిన వెంకటేశ్వర్లు, ఛలసాని జగన్, ఆర్ఎంపి డాక్టర్స్ అర్జునరావు, కోటేశ్వరరావు, కాసాని శ్రీనివాస్, పగిళ్ల రోషయ్య, లెక్కల శ్రీనివాస్ గ్రామ సెక్రటరీ వెంకటనారాయణ, బాడిశా రామారావు, ముత్తవరపు వెంకయ్య, సుబ్బారావు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా చాకలిశేరిపెల్లిలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

**చివరి రోజు బహుమతులు అందజేసిన రమేష్ నాయక్**

**మొదటి బహుమతి 10000,**

**రెండో బహుమతి 5000**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం చాకలిశేరి పెల్లి గ్రామంలో సిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ వడ్త్యా రమేష్ నాయక్ సహకారంతో కార్యక్రమాలు నిర్వహించారు. విజేతలకు ప్రైజ్ మనీ అందజేశారు. రాయల్ టీం మొదటి బహుమతి గెలుచుకుంది. గెలిచిన వారికి గ్రామానికి చెందిన నాయకులు మాచర్ల శ్రీశైలం, పగడాల రమేష్ 10000 రూపాయలు విజేతలకు బహుమతిగా అందజేశారు. రాయల్ టీం కెప్టెన్ పగడాల శంకర్, శివశంకర్, పోలే. కిరణ్, కొండల్, పగడాల వినోద్, పోలే పరమేష్, సందీప్, అశోక్, కిరణ్, కేశగొని ప్రణవ్, దీక్షిత్, కార్తీక్, బన్నీ తదితరులు ఉన్నారు. రెండవ బహుమతి విజేత కింగ్స్ టీంకి 5000 రూపాయలు అందజేశారు. క్రీడాకారులకు తమ వంతు ఎప్పుడు స్వయసాకారాలు ఉంటాయని దేవరకొండ డివిజన్ బిఆర్ఎస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే వడ్త్య రమేష్ నాయక్, గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాచర్ల శ్రీశైలం అన్నారు. రెండో బహుమతి విజేతలు కెప్టెన్ కే.సందీప్, శ్రీశైలం, శంకర్, సైదులు, మద్దెల శివ, మామిడి శివ, సురేందర్, రామకృష్ణ, చిన్ను, గణేష్, శ్రీకాంత్, నరేష్, చింటూ, లోకేష్, శివ, అనిల్, కృష్ణ, అరవింద్, పగడాల రేవంత్ రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# మహిళలు, విద్యార్థినిల రక్షణకు అధిక ప్రాధాన్యం...

(మొదటిపేజీ తరువాయి)

జైలు శిక్షలు పడుతాయని తెలిపారు. 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ఎలాంటి ఆకర్షణలకు లోను కాకుండా చదువుకోవడం పై దృష్టి పెట్టాలని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు పిల్లల నడవడికపై దృష్టి పెట్టాలని వీరిని గమనించాలని ఏమైనా తప్పుడు మార్గంలోకి వెళ్తున్నట్లయితే వారిని కౌన్సిలింగ్ ద్వారా సన్మార్గంలోకి తీసుకురావాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యాసంస్థల్లో ఆయా యాజమాన్యాలు జాగ్రత్తలు పాటించాలని, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ లాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీసు శాఖ సహకారంతో విద్యాసంస్థల్లో యాంటి ర్యాగింగ్ కమిటిలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ పోలీసు, షీ టీం బృందాలు రద్దీ ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరు కూడా మహిళలను విద్యార్థినీలను వేధింపులకు గురిచేయకుండా ఉండాలని హెచ్చరించారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారికి ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ

(మొదటిపేజీ తరువాయి)

మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఆదివారం సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# జూన్ 3 నుంచి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

## – తహాశీల్దార్ అంజిరెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు భువనగిరి తహాశీల్దార్ అంజిరెడ్డి తెలిపారు. భువనగిరి మండలం లోని గ్రామాల వారిగా ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. ఆయా గ్రామ ప్రజలు ఏవైన భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ సదుస్సులలో రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించాలని, ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి, సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సుల వివరాలు ఈ దిగువ తెలిపిన విధంగా ఉన్నవి, భువనగిరి మండలం, కేసారం, జూన్ 3న, పగిడిపల్లి, వడపర్తి, జూన్ 4న, కూనూరు, ముస్త్యాలపల్లి, అనాజీపురం జూన్ 5న, యర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, జూన్ 6న, సూరెపల్లి, బాగాయత్ భువనగిరి జూన్ 9న, గౌస్‌నగర్, హన్మపురం, తాజ్ పూర్ జూన 10న, తుక్కపురం, బిఎన్ తిమ్మాపురం, జూన్ 11న, చందుపట్ల, నందనం, జూన్ 12న పెంచికల్ పహాడ్, బొల్లెపల్లి జూన్ 13న, వీరవెల్లి, బస్వాపురం : జూన్ 16న, బండసోమారం, హుస్సెనాబాద్ : జూన్ 17న అనంతారం, రామచంద్రాపురం జూన్ 18న రాయిగిరి, చీమలకొండూరు : జూన్ 19న భువనగిరి, బొమ్మయిపల్లి : జూన్ 20న, నిర్వహించనున్నట్లు భువనగిరి తహాశీల్దార్ పేర్కొన్నారు.

# అథ్లెటిక్‌లో ప్రథమ స్థానం సాధించిన ఆకాంక్ష విద్యార్థి




హాలియా, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని జింఖానా మైదానంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో హాలియా పట్టణంలోని ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.పవన్ కుమార్ పాల్గొని ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ మోదాల రవీందర్ తెలిపారు. ఆదివారం జింఖానా మైదానంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ 300 మీటర్ల పోటీలలో 33 జిల్లాలు పాల్గొనగా ఉత్తమ ప్రతిభ కనబరిచి పవన్ కుమార్ ప్రథమ స్థానం సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, పీఈటి ఆవుల చంద్రశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# హాజీపూర్‌లో బొడ్రాయి పండగ పూజలు

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని హాజీపూర్ గ్రామంలో బొడ్రాయి పండగ ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇళ్ళు బంధువులతో సందడిగా మారింది. గ్రామస్థుల సహకారంతో పండగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులతో సహా గ్రామస్థులు, అతిథులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బొడ్రాయి పండగలో పాల్గొన్న బూడిద బిక్షమయ్య



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : హాజీపూర్ గ్రామంలో నిర్వహించిన బొడ్రాయిపండగలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగొని వెంకటేష్‌గౌడ్, పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ, మాజీ ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి, సతీష్, కట్ట శ్రీకాంత్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యాదవులకు చట్టసభల్లో 16శాతం వాటా దక్కాలి

## తగుళ్ళ జనార్ధన్ యాదవ్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః యాదవులకు చట్టసభల్లో 16శాతం వాటా దక్కాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహర్షి డిగ్రీ కళాశాలలో జిల్లా నూతన కమిటి నియమించి మాట్లాడారు. ప్రకృతి ఒడిలో యాదవులు అధిక శాతం ఉంటూ, ప్రతి పంట పండిస్తూ, జంతువులను సాదుతూ దేశానికి అన్నం పెడుతున్న యాదవులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం ఇవ్వకుండా పెద్ద పార్టీలు రాజకీయంగా మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఒక యాదవకు మంత్రి పదవి ఇచ్చి, రానున్న రోజుల్లో ఎమ్మెల్సీలుగా అధికులను యాదవులనే తీసుకోవాలని, కార్పోరేషన్ చైర్మన్లుగా, ప్రతి నియామకాలలో యాదవులకు అధిక శాతం పదువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవుల జనాభా ధమాషా ప్రకారం సీట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జటంగి వెంకట నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో నూతన కమిటి నియామకం జరిగింది. నూతన కమిటి జిల్లా గౌరవ అధ్యక్షులు సుంకరబోయిన వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షులు కోడి సత్యనారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఆరాల రమేష్ యాదవ్, కార్యదర్శి కమ్మాల లింగయ్య యాదవ్, కోశాధికారి దుబాని మల్లేష్, సలహాదారులు మన్నె యాదగిరి యాదవ్, కోడి శివ యాదవ్, పట్టణ అధ్యక్షులు గొంౘ్ర హరీష్ యాదవ్, ఉపాధ్యక్షులు గడ్డం శివ యాదవ్, ప్రధాన కార్యదర్శి గజ్జి గోపి యాదవ్, సూర్యాపేట నియోజక వర్గం అధ్యక్షులు సుంకరబోయిన సతీష్ యాదవ్, తుంగతుర్తి నియోజక వర్గ అధ్యక్షులు బయ్యా ఉపేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు పగిడి ఉపేందర్ యాదవ్, మండల అధ్యక్షులు బొల్లం ప్రభాకర్ యాదవ్, ఉప్పల మధుసూదన్ యాదవ్, బొల్లక గణేష్ యాదవ్, గొర్ల అంజయ్య యాదవ్, నల్లబోతు అనిల్ యాదవ్, కోడి మల్లేష్ యాదవ్, అల్లంల శ్రీనివాస్ యాదవ్, గజ్జి నాగరాజు యాదవ్, హరీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 4గురు పోలీసు సిబ్బందికి రాష్ట్రస్థాయి పోలీసు సేవా పథకాలు

## జిల్లా ఎస్పీ కె.నరసింహ

సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః 2025 సంవత్సరం జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ అవార్డు నందు సూర్యాపేట జిల్లా పోలీసులకు పోలీసు సేవా పతకాలు వచ్చినట్లు జిల్లా ఎస్పీ కె నరసింహ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్స్ పి సాగర్‌రావు, వి వెంకటరమణ, సూర్యాపేట జిల్లా ఆర్మడ్ పోలీసు విభాగం, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ లింగయ్య, ఏఆర్ కానిస్టేబుల్ యం నాగమోహన్‌లకు పతకాలు వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ఈ నెల 3 నుండి 17 వరకు భూభారతి రెవెన్యూ సదస్సులు

## తహసీల్దార్ శేషగిరిరావు



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూ దూర్ మండలంలోని గ్రామాలలో జూన్ 3 నుండి 17 వరకు అన్ని రెవెన్యూ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శేషగిరిరావు ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఈ సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు తహసీల్దార్, నాయబ్ తహసీల్దార్ ఆధ్వర్యంలో జరిగే సదస్సులో రైతులు సమస్యలు దరఖాస్తులను స్వయంగా స్వీకరించనున్నట్లు తెలిపారు. అడ్డగూడూర్ మండలంలో 11 రెవెన్యూ గ్రామాలు ఉండగా ఈ నెల 3న చిన్నపడిశాల, 4న ధర్మారం, జానకిపురం,5 చౌళ్ల రామారం 6, డి.రేపాక 9, చిర్రగూడూర్ 10, వెల్దేవి 11, కోటమర్తి 12, కంచనపల్లి 13, గట్టుసింగారం 14, అడ్డగూడూర్ 17. పైన సూచించిన తేదీలలో రెవెన్యూ సదస్సులు ఉంటాయి కనుక మండల ప్రజలు ఆయా గ్రామాల రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల రైతులకు తహసీల్దార్ శేషగిరిరావు ఒక ప్రకనటనలో తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంత్రి దామోదరం రాజనర్సింహకు సన్మానం



నల్గొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయిన తర్వాత తొలిసారిగా నల్గొండ జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా ఎంఆర్పిఎస్, ఉపకులాల ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదరం రాజనర్సింహను ఘనంగా సన్మానించారు. ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రిని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, నెల్లికంటి సత్యంతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య ఆధ్వర్యంలో మంత్రి దామోదరం రాజనర్సింహ, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలకు బొకే అందజేసి శాలువాతో సన్మానించి ఎస్సీ వర్గీకరణ అమలు పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతో రాష్ట్రంలో మాదిగలకు, మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ జేఏసీ నాయకులు పెరిక ఉమామహేశ్వర్, జగన్, తులసీదాస్, భాషపాక హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం మండలం అధ్యక్షులు కోరిమి ఓంకారం, మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోలు వెంకట్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ధోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శుజావుద్దిన్, పల్లె వెంకన్న, ట్రస్మ అధ్యక్షులు కోడి శ్రీనివాసులు మాజీ సర్పంచ్ కావలి ఆంజనేయులు, కోడి గిరిబాబు, కల్మికొండ జనార్ధన్, నల్లగంటి మల్లేశం, అబ్బనబోయినలింగయ్య, బూతరాజు ఆంజనేయులు, మేకల వెంకన్న, రాములు, లక్ష్మణ్, సైదులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు, గండు వెంకట్ గౌడ్, రామ్మూర్తి, బొమ్మర యాదయ్య, కల్లెట్ల మారయ్య, ఎలక్షన్, జాన్ రెడ్డి, బీమనపల్లి శేఖర్, పున్నా ధర్మేందర్, కట్ట బిక్షం, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పుల్లారెడ్డి, మేకల సాగర్ రెడ్డి, మహిళా నాయకులు పందిరి రాధ, కారింగు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం





సందర్భంగా ఆదివారం పలువురు నాయకులు క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాష్ట్ర మహిళా అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభరాణి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వట్టికోటి శేఖర్, జక్కలి ఐలయ్య యాదవ్, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, సీనియర్ నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి జాల వెంకటేశ్వర్లు, మాదగోని రాజేష్ గౌడ్, మాదగోని దేవలోకం, మునుగోడు నియోజకవర్గం ముఖ్య నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి 58వ జన్మదినం సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలోని అధికారిక క్యాంపు కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని రాజ్ గోపాల్ రెడ్డి ప్రారంభించారు. రక్తదానం చేసిన యువకులకు ఎమ్మెల్యే పత్రాలను అందజేశారు. అనంతరం తన జన్మదిన సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా అభిమానులు కార్యకర్తలకు వడ్డించారు. రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మునుగోడు క్యాంప్ కార్యాలయానికి చేరుకుని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు వివిధ జిల్లాల నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి అధిక సంఖ్యలో మనుగోడుకి నాయకులు వచ్చారు. కొందరు బొకేలు శాలువాలతో జన్మదిన శుభాకాంక్షలు తెలుపగా, మరికొందరు నోట్ బుక్స్, పెన్నులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులతో పాటు అధికారులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పైన ఉన్న అభిమానంతో క్యాంపు కార్యాలయానికి వచ్చి ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి ప్రయాస పడుతూ అభిమానంతో వచ్చిన దివ్యాంగుల మధ్య కూర్చుని వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డి తో పాటు, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, నారబోయిన రవి ముదిరాజ్, వట్టికోటి శేఖర్, జక్కలి ఐలయ్య యాదవ్, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, సీనియర్ నాయకులు వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి జాల వెంకటేశ్వర్లు, మాదగోని రాజేష్ గౌడ్, మాదగోని దేవలోకం, మునుగోడు నియోజకవర్గం ముఖ్య నాయకులు ,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** నల్లగొండ ఉమ్మడి జిల్లా ముద్దు బిడ్డ, భువనగిరి మొదటి పార్లమెంట్ సభ్యులు, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బర్రె జహంగీర్ భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మునుగోడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాజగోపాల్ రెడ్డి భువనగిరి ప్రథమ పార్లమెంట్ సభ్యునిగా శాసనమండలి సభ్యునిగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నమ్మిన కార్యకర్తకు వెన్నంటి ఉండి ఆపద సమయంలో అన్నా అంటే నేనున్నానని ధైర్యం ఇచ్చే నిస్వార్ధ నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భవిష్యత్తులో ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో పదోన్నతి పొందాలని నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలుతో కార్యకర్తలకు ఎప్పుడు సహకరించాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి కరీం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం



సందర్భంగా ఆదివారం మునుగోడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బారి కటౌట్ ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బారి కటౌట్‌నీ ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్న పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ సర్పంచులు జాల వెంకటేశ్వర్లు,నడింపల్లి యాదగిరి, మాదగొని రాజేష్ గౌడ్, మండల నాయకులు మందుల బీరప్ప, యువజన కాంగ్రెస్ నాయకులు జాల మణి, చలిచీమల యాదగిరి, అనంత లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మునుగోడు అభివృద్ధి ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,





మర్రిగూడలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

పేదల పెన్నిధి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన జన్మదిన కేకును రాజగోపాల్ రెడ్డి కట్ చేశారు. అనంతరం ఆయన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ,శ్రేయోభిలాషులు అశేష కాంగ్రెస్ కార్యకర్తల నడుమ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పార్టీ కార్యాలయం నుండి మర్రిగూడ మండల కేంద్రంలో రాజన్న ఫ్లెక్సీ హోల్డింగులతో కాంగ్రెస్ నాయకులు టపాకాయలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్, శివన్నగూడ ఆలయ కమిటీ చైర్మన్ రాపోలు యాదగిరి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాసా నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్ , పాల్వాయి అనిల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జముల వెంకటేష్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు కోడాల అల్వాల్ రెడ్డి, అజిలాపురం మాజీ సర్పంచ్ దండేద్కర్ అనసూయ అంజయ్య, తిరుగండ్లపల్లి మాజీ సర్పంచ్ ఐతపాక జంగయ్య, యరగండ్లపల్లి మాజీ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య, తమ్మడపల్లి కొట్టం మాధవి రమేష్, మహిళా నాయకురాలు మెండు దీపిక రెడ్డి, ఎలిమినేటి సత్తిరెడ్డి, శివన్నగూడ మాజీ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరి రెడ్డి, మాధగోని మహేష్, కమ్మగూడ మాజీ సర్పంచ్ మార్నేని ఉదయ, ఫ్యాక్స్ డైరెక్టర్ పగడాల లింగయ్య, ఏడుకొండల గౌడ్, దండేటికార్ మల్కాజి, శ్రీను, గొట్టిముకుల దేవేందర్, వంపు వెంకట్, ఆయా గ్రామాల మాజీ ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

# పాలకులు మారిన మారని విధానాలు

## - హామీలను అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

## - 11 ఏళ్లుగా జరగని అభివృద్ధి, సంక్షేమం

## - విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి




మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పాలకులు మారిన విధానాలు మారటం లేదని నేటికి రాష్ట్ర అభివృద్ధి జరగటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయం లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల వివక్ష చూపుతుందని దీనివల్ల ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఉన్న రాష్ట్రా లకు నిధుల కేటాయింపుల సహకారం అందించడం లేదని ఆరోపించారు. విభజన హామీలు కూడా అమలు కావడం లదని విమర్శించారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ఇప్పటి ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. దీని వలన పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందటంలేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఏ ప్రభుత్వం ఇప్పటివరకు పేదలకు ఇందిరమ్మ ఇల్లు పంపిణీ చేయలేదన్నారు. మహిళలకు ఇచ్చే మహాలక్ష్మి పథకం, పెంచుతామన్న ఆసరా పెన్షన్ ఇవ్వాలని, రైతు భరోసా ఇవ్వాలని, నిరుద్యోగ భృతి అమలు చేసి ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యం రంగాలను నిర్వీర్యం చేస్తున్నదని, ప్రవైట్ పరంకు ప్రోత్సహిస్తున్నదన్నారు. అతిపెద్ద వ్యాపార రంగంగా విద్యా, వైద్య రంగాలను మార్చారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో గ్రామపంచాయతీలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో కోటి 20 లక్షల మంది అసంఘటితరంగా కార్మికులు ఉన్నారని వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ ప్రభుత్వం ప్రాజెక్టులకు ప్రార్ధన తీయడం లేదని లిఫ్టుల ఇరిగేషన్ నిర్వహణ బాధ్యత చేపట్టడం లేదని, కట్టిన ప్రాజెక్టులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తుందని దాని ఫలితంగా ప్రజల తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని చెప్పారు. పేద ప్రజల అభివృద్ధి జరిగినప్పుడే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, జిల్లా నాయకులు పాదూరి శశిధర్ రెడ్డి, సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయణ రావు, లింగయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# భట్టిపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

## - జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్



భువనగిరి, మేజర్‌న్యూస్ : అమరజీవి బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం ప్రతి కామ్రేడ్లు కృషి చేయాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. 14వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన సభలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ముఖ్యఅతిగా పాల్గొని మాట్లాడుతూ ఆయన ఆశయ సాధన కోసం, ప్రతి ఒక్క కామ్రేడ్లు కృషి చేసి, ఆయన ఆశలను ముందు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభకు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ అధ్యక్షత వహించారు. బట్టుపల్లి శ్రీనివాస్ విద్యార్థి ఉద్యమంకి ఆకర్షితులై విద్యార్థి నాయకుడిగా కార్మిక నాయకునిగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గా పట్టణంలో ఉన్నటువంటి పీడిత ప్రజల హక్కుల కోసం పేదల కోసం ఇంటి స్థలాల కోసం ఇంటి నిర్మాణం కోసం పోరాటాలు నడిపినటువంటి బట్టుపల్లి శ్రీనివాస్ ఆశయాలను ఆశయ సాధన కోసం సిపిఐఎం పట్టణ కమిటీ ముందుకు పోవాలని ఎండి జహంగీర్ కోరారు. ఆ తర్వాత కౌన్సిలర్‌గా ఎన్నికైన కార్మిక సమస్యల కోసం గ్రామీణ వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం సుదీర్ఘమైన పోరాటాలు చేసిన స్థానిక సమస్యల పై పట్టణంలోని నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తూ అధికారులు హామీలు అమలు చేయక నిరాశతో గురి అయిన పట్టణంలోని ప్రజలను ఉద్యమాల వైపుకు నడిపించిన మున్సిపల్ ఆఫీస్ ముందు అమర నిరాహార దీక్ష చేపట్టాలని అమర నిరాహార దీక్షకు అధికారులు స్పందిస్తూ శిబిరానికి ప్రభుత్వం అధికారులు శిబిరానికి చేరుకొని ఇంటి స్థలాల కోసం హామీ ఇవ్వడం జరిగింది. అందులో భాగంగానే సింగన్నగూడెం ఇందిరమ్మ కాలనీలో హుస్నాబాద్ ఇందిరమ్మ కాలనీలో ఈ రెండు కాలనీలో ఇంటి పట్టాలను అమర నిరాహార దీక్ష వలన సాధించడం జరిగింది. 700 సర్వే నెంబర్ మొదుగుంపల్లి రోడ్‌లో 105 మందికి పట్టాలు ఇచ్చినారు. కానీ స్థలం చూపించలేదు అమరజీవి బట్టిపల్లి శ్రీనివాస్ ఆశయ సాధన కోసం 700 సర్వే నెంబర్‌లోని పేదలను గుడిసెలు వేసుకోవాలని సిపిఐఎం పార్టీ ముందుండి పోరాటాలకు ముందుకు పోవాలని జహంగీర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టిపల్లి శ్రీనివాస్ సతీమణి బట్టి పల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, బీఎస్పీ నాయకులు బట్టు రామచంద్రయ్య, జిల్లా నాయకులు దయ్యాల నరసింహ, సిర్పాంగి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్ల ముత్యాలు, పట్టణ కార్యవర్గ సభ్యులు గంధమల మాతయ్య, బందెల ఎల్లయ్య, కల్లూరి నాగమణి, వోల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్, దండుగిరి, చింతల శివ, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఈర్ల రాహుల్,కొత్త లలిత, దండు పద్మారావు,దండు యాదగిరి, ఆడపు యాదగిరి,గంధ మల్ల బాలమణి, దండు స్వరూప, దండు హేమలత, గౌటిమంగా, భట్టి పల్లి నవీన్ కుమార్, దండు దినేష్, బట్టుపల్లి సాయి, బట్టుపల్లి వినయ్, బట్టు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు



అడ్డగూడూర్, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్, లక్ష్మిదేవికాల్వ మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, లక్ష్మయ్య, కడారి రమేష్, గూడెపు పాండు, కప్పల రాజేష్, గూడెపు నాగరాజు, మాజీ సర్పంచ్ యేసురత్నం, భిక్షంరెడ్డి, షకీల్, మారిశెట్టి మల్లేష్, రాచకొండ శ్రీనివాస్, సతీష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# దేవానాయక్ దేవస్థానం నూతన పూజారిగా ధరావత్ వెల్మ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల దేవానాయక్ దేవస్థానం (దేవ నాయకుల మఠ్రి) నూతన పూజారిగా ధరావత్ వెల్మను నియమిస్తున్నట్లు దాదా దేవ్ దేవల్ ట్రస్టు చైర్మన్ ధరావత్ చందులాల్ ప్రకటించారు. ఆదివారం దేవానాయక్ దేవాలయం ఆవరణలో భక్తుల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేవానాయక్ దేవాలయానికి స్థానికంగానే కాకుండా దాదాపు ఐదు రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు ఇక్కడికి వచ్చి వెళుంటారని అన్నారు. దాదా దేవ్ దేవల్ దేవా నాయక్ దేవస్థానం ప్రస్తుత తరపున నూతన పూజారిగా బ్రహ్మచారి అయిన ధరావత్ వెల్మను నియమిస్తున్నామని ప్రకటించారు. గతంలో ఉన్న పూజారికి ఈ ఆలయంతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఇకనుండి ధరావత్ వెల్మ మాత్రమే ఈ ఆలయానికి పూజారి అని అన్నారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు, స్థానిక రెవెన్యూ, పోలీసు అధికారులకు తమ ట్రస్టు తరఫున తీర్మానాన్ని పంపిస్తున్నామని ప్రకటించారు. ఈ ఆలయాన్ని మరింత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తామని నిత్యం ఇక్కడికి ఐదు రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి వెళ్తుంటారని అన్నారు. సుమారు 1000 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈ దేవాలయం ఎంతో మహిమాన్వితమైందని అన్నారు. గత పూజారి స్వార్థంతో ఈ ఆలయంలో అభివృద్ధి జరగకుండా అడ్డుకున్నారని విమర్శించారు. ఇక ముందు అలా జరగకుండా కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా నూతన పూజారి ధరావత్ వెల్మకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ధరావత్ జగన్, భూక్య మని రామ్, ధరావత్ జగన్, ధరావత్ కిషన్, ధరావత్ శ్రీనివాస్, ధరావత్ దేవేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చిలుకూరు మండల వాసికి డాక్టరేట్

## - మొలుగూరి నాగరాజు సేవకు దక్కిన అరుదైన



చిలుకూరు, మేజర్‌న్యూస్ : అమెరికాకు చెందిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు సామాజిక సేవ విభాగంలో చిలుకూరు మండలం ఆచార్యులగూడెం గ్రామానికి చెందిన మొలుగూరి నాగరాజుకు డాక్టరేట్‌కు ఎంపిక కావడం జరిగింది, హైదరాబాద్‌లో త్యాగరాయ గానా శిల్ప కళా వేదికలో శనివారం భారత దేశ ఛాన్సలర్ జేమ్స్ ఆమోస్ చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకోవడం జరిగింది, మొలుగూరి నాగరాజు అతి సామాన్య కూలి పని చేసుకొనే కుటుంబంలో పుట్టినప్పటికీ విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలంతో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో విద్యార్థి నాయకుడిగా విద్యా రంగం సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని అప్పటినుండే ప్రక్కవారికి ఎంతో కొంత తన వంతు సహాయం చేయాలని ఉద్దేశంతో 13 సంవత్సరాల క్రితం"ఆలోచన ఫౌండేషన్ అనేస్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి మొదటిగా "ఆడపిల్లను పుట్టనిద్దాం" 'ఆడపిల్లను చదవనిద్దాం" "ఆడపిల్లను ఎరగనిద్దాం" అనే నినాదంతో భ్రూణ హత్యలకు వ్యతిరేకంగా పోస్టర్లు ముద్రించి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళ మంత్రులైన డీకే అరుణ, సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్కల చేతుల మీదుగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులో పోస్టర్ ఆవిష్కరణ చేసి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఆనాటి ఉన్నత అధికారులతో ప్రశంసలు పొందడం జరిగింది. విద్య ఒక్కటే సమాజంలో మనిషికి మహోన్నత గౌరవాన్నిస్తుందనే ఉద్దేశంతో పాఠశాలలో మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు చదువులో ముందున్న పేద విద్యార్థిని విద్యార్థులకు ఫౌండేషన్ తరపున సహాయ సహకారాలు అందించడం జరిగుతుంది, అంతేకాకుండా పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ, ఉచిత బ్యాంకు ఉద్యోగాలకు కోచింగ్, (ముత్తూట్ బ్యాంక్) ఆధ్యాత్మికం, వైద్యం, ఉచిత కంటి వైద్య శిబిరం వంటి అనేకమైన సామాజిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఆలోచన ఫౌండేషన్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను పరిశీలించిన డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుండి వివిధ రంగాలలో ప్రావీణ్యత సాధించిన ముగ్గురిని ఎంపిక చేయగా ముగ్గురిలో ఒకడిగా మొలుగూరి నాగరాజుకి ఈ గౌరవం దక్కింది, ఆచార్యుల గూడెం గ్రామం నుండి మొట్ట మొదటి డాక్టరెట్ పొందిన వ్యక్తిగా నాగరాజుకి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఇక మునుముందు ఇంకెన్నో మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అభినందించారు.

# ములకలపల్లి కుమారి ఆశయ సాధనకు కంకణ బద్ధలు కావాలి



మునగాల, మేజర్‌న్యూస్ : ములకలపల్లి కుమారి ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కంకణ బద్దులు కావాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. ఆదివారం మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరైన బి.వెంకట్ మాట్లాడుతూ ములకలపల్లి కుమారి మరణం ప్రభుత్వ హత్య అని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టడం మూలంగా ఆ సంపదను దోచుకునేందుకు పెట్టుబడిదారులు చేస్తున్న వినాశనంలో భాగంగానే ప్రకృతి విధ్వంసం జరుగుతుందని దాని మూలంగా ప్రజల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. దీని మూలంగానే ములకలపల్లి కుమారి మృతి చెందారని అన్నారు. ములకలపల్లి రాములును సిపిఎం పార్టీ నాయకుడిగా ఎదగడంలో కుమారి సహకారం ఎంతో ఉందన్నారు. సిపిఎం నాయకుడిగా, ప్రజా ప్రతినిధిగా తన భర్త ములకలపల్లిరాములు ఎన్నికై ప్రజా సేవలో ఉన్నప్పుడు ఆమె ఎంతో ఓర్పుగా ఉంటూ అన్ని విధాలుగా ఆయనకు చేదోడు వాదోడుగా ఉంటూ సహాయ, సహకారాలు అందించారని అన్నారు. ఇంటికి వచ్చే నాయకులకు, కార్యకర్తలను ఆప్యాయతగా పిలుస్తూ వారికి భోజనాలు పెట్టే వారన్నారు. భర్త పార్టీ పనిలో ఉండగా ఆమె కుటుంబ బాధ్యతలు చూస్తూ పిల్లలను పెంచిపోషించిందని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ మునగాల మండలంలో శత్రువుల భారీ నుండి పార్టీని, కార్యకర్తలను కాపాడటంలో ములకలపల్లి రాములు ఎంతో కృషి చేశారని అన్నారు.పార్టీ ఆధ్వర్యంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో పాల్గొన్నారని గుర్తు చేశారు.ములకలపల్లి రాములు కు చేదోడు వాదోడుగా ఉండటమే కాకుండా పార్టీ, ప్రజా సంఘాల కార్యక్రమాల్లో కుమారిపాల్గొనేదని అన్నారు. పార్టీ, ప్రజా సంఘాల మహాసభలు జరిగిన సందర్భంగా వాలంటీర్‌గా అనేక సేవలు అందించడంలో కుమారి ముందువరుసలో ఉండేది అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ పార్టీ బాధ్యతలో ఉన్న నాయకులకు కుటుంబ బాధ్యతలు చూసే మహిళలు మరణించడంచాలా బాధాకరమైన అన్నారు. ములకలపల్లి రాములుకు సమాజం అండగా నిలవాలని కోరారు. ఉద్యమంలో గత 30 ఏళ్లుగా రాములు ప్రజా ఉద్యమాలలో పనిచేస్తున్నారని అన్నారు. తాను ఆప్యాయతతో పలకరించి కలగొలుపుగా ఉండేది అన్నారు. రాములుకు అండదండలుగా ఉండే కుమారి మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళిఅర్పించారు. అంతకుముందు ములకలపల్లి కుమారి స్మృతి యార్థం సిపిఎం కొక్కిరేణి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాటల సిడిని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవిష్కరించారు. సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట రాములు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు, మట్టిపల్లి సైదులు,కోట గోపి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొప్పన పద్మ, జగన్, బొజ్జ చిన్న వెంకులు, సిపిఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, మిట్టగనుపుల ముత్యాలు, షేక్ సైదా, బచ్చల కూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, సిపిఐ జిల్లా నాయకులు దొడ్డ వెంకటయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు ఒక్కంతుల ప్రభాకర్, ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు వసుకుల ముట్టయ్య, నాయకులు చందా చంద్రయ్య, జంపాల స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం నడికూడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త బద్దెపాక శంకర్- పార్వతి దంపతుల కుమార్తెలు నందిని, లాస్య, కుమారుడు శ్రీశాంత్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం ఆదివారం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ సన్నిధిలోని శ్రీ రేణుకా మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ మహోత్సవానికి గుర్రంపోడు మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నందిని, లాస్య, శ్రీశాంత్‌లను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మజీ ఎంపీటీసీ కలకొండ అనిత కళ్యాణ్, జెడ్పీటీసీ సోషల్ మీడియా ఇన్చార్జి కలకొండ శ్రీకాంత్, నాయకులు టంగుటూరి సాగర్, దాసరి లక్ష్మయ్య, మాతంగి యాదయ్య, ఐతరాజు భరత్, అశోక్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నిషేధించాలి



మునగాల, మేజర్‌న్యూస్ : దేశంలో ప్లాస్టిక్ ను నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ఆదివారం పత్రిక ప్రకటనలు ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మునగాలలో మాట్లాడు తూ ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాల వల్ల మానవజాతికి క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండి ఎంతో మంది క్యాన్సర్ భూతానికి బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అన్ని షాపులలో ప్లాస్టిక్‌ను నిషేధించి బత్తా గోనె సంచులను తీసుకురావాలని అన్నారు. ఇప్పటికైనా మానవజాతి స్పందించి ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలో ప్లాస్టిక్ నిషేధానికి కట్టుబడి ఉండి క్యాన్సర్ భూతానికి బలికాకుండా ఉండాలని ప్రభుత్వాలు కూడా ఈ అంశంపై చిత్తశుద్ధి చూపించి ప్లాస్టిక్ నిషేధాన్ని పూర్తిగా అమలుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

## రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### తహసిల్దార్ గుగులోతు దేశ్య నాయక్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకోవాలని, ఈ సదా ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తాసిల్దార్ గూగులోతు దేశ్యనాయక్ రైతులకు సూచించారు. జూన్ 3 నుండి 20వ తేదీ వరకు కొత్త భూభారతి చట్టం చట్టం ద్వారా భూమి వివిధ సమస్యలతో పరిష్కారం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన అధ్యాయాన్ని విడుదల చేసిందని అన్నారు. ఈనెల 3న నాగాయపల్లి, గోపాలపురం, 4న కొండాపురం, శ్రీనివాసపురం, 5న వాసాలమర్రి, తిరుమలాపురం, 9న మాదాపురం, చిన్న లక్ష్మాపురం, 10న తుర్కపల్లి, మల్కాపూర్, 11న కోమటికుంట, వెంకటాపూర్, దత్తాయిపల్లి ,12న ఇబ్రహీంపురం, కోనాపురం, 13న వేల్పు పల్లి, ధర్మారం, 16న రూస్తాపురం, 17న గంధ మల్ల, 18న వీరారెడ్డి పల్లి, 19న ములకలపల్లి, 20న పల్లెపహాడ్ గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి పరిష్కారం కానీ భూ సమస్యలు ఏమైనా ఉంటే ఈ సదస్సులో పరిష్కరించుకోవడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.